PRGI - TGTEL/25/A0348

జాతీయ తెలుగు దినపత్రిక

Published by
తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్

# సందేశం టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

ఆదివారం 11-10-2026 | పేజీలు : 8 | వెల రు : 2/- | సంపుటి : 2 సంచిక :131 | ప్రచురణ: సూర్యాపేట | ఎడిటర్ : శెట్టి వెంకటేష్

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం:




2లో

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## తిరుమలను వ్యాపార కేంద్రంగా మారిస్తే ఊరుకోం:



2లో

## మౌలిక వసతుల కల్పనే లక్ష్యం: మంత్రి తుమ్మల



2లో

ఖమ్మం అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: మంత్రి తుమ్మల. మధురానగర్‌లో నూతన సీసీ రోడ్లు, డ్రైయిన్లు ప్రారంభం. 9, 12, 13, 14వ డివిజన్లలో అభివృద్ధి పనులు.

# ఢిల్లీలో నిరసనల వేళ..

## విజయ్‌తో రాహుల్ భేటీ



- తమిళనాడులో సీఎం విజయ్‌తో రాహుల్ గాంధీ భేటీ.
- విజయ్ నివాసంలో గంటపాటు రాజకీయ చర్చలు.
- అనంతరం కేఫ్‌కు వెళ్లిన ఇద్దరు నేతలు.
- చెన్నైలో విద్యార్థుల కార్యక్రమం లో రాహుల్ పాల్గొనన్నారు.



2లో

## ఫ్లైదుబాయ్ ఘటన.. ఎన్ఐఏ కేసు నమోదు



ఇటీవల ఫ్లైదుబాయ్ విమానంలో కెప్టెన్ స్మిత్ మచ్చుర్‌పై జరిగిన దాడి ఘటనపై 'జాతీయ దర్యాప్తు సంస్థ' కేసు నమోదు చేసింది. యాంటీ-హైజాకింగ్ చట్టం-2016, చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం లోని సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. విమాన హైజాక్ ప్రయత్నం వెనుక ఉన్న భారీ కుట్ర, భారత్‌పై దాడి జరిగే అవకాశం, ఆ కుట్రను ఎలా ప్లాన్ చేశారనే కోణాల్లో దర్యాప్తు చేయనున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ 30న దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌కు బయల్దేరిన విమానం కాక్‌పిట్‌లో స్మిత్ మచ్చుర్‌పై కోపైలట్ దాడి చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే సౌదీ అరేబియా, యూఏఈ, ఇజ్రాయెల్‌లు ఈ ఘటనపై వేర్వేరుగా దర్యాప్తు చేస్తున్నాయి.

## హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీల్లో ప్రతి వార్డుకు రూ.5 లక్షల నిధులు

- పట్టణాలు, గ్రామాల సమగ్ర అభివృద్ధే నా బాధ్యత -- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



- ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలి
- వచ్చే వర్షాకాలం వరకు సాగర్ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి

2లో

## పట్టభద్రుల మద్దతు కూడగట్టండి..

### కాంగ్రెస్ శ్రేణులకు పొంగులేటి పిలుపు

ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని.. ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. త్వరలోనే మరిన్ని ఉద్యోగ నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్లు విడుదల కానున్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ వారికి అండగా నిలుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో పట్టభద్రుల మద్దతు పొందేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రతి ఓటరుకు వివరించాలని పార్టీ నాయకులు.. కార్యకర్తలకు సూచించారు.



# ఢిల్లీ ఆందోళనలు

## .. దీదీని అదుపులోకి తీసుకున్న పోలీసులు

- ఢిల్లీ నిరసనల్లో మమతా బెనర్జీ సహా పలువురు నేతలు అదుపులోకి.
- కేజ్రీవాల్‌ను అడ్డుకుని పోలీసుల తరలింపు.
- ప్రశాంత్ భూషణ్, యోగేంద్ర యాదవ్ కూడా అదుపులోకి.
- జంతర్ మంతర్ వద్ద ఆందోళనకారుల రాళ్ల దాడి చేసినట్లు సమాచారం.
- చండీగఢ్‌లో మనీశ్ సిసోదియా సహా పలువురి అరెస్టు.



2లో

## శ్రీవారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన.. డిప్యూటీ సీఎం భట్టికి ఆహ్వానం

ఖమ్మం(కమాన్ బజార్): ఈ నెల 12న ఖమ్మం నగరం అల్లిపురం-కొత్తగూడెం గ్రామాల మధ్య తితిదే ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన జరగనుంది. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిసి, కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుమ్మల.. భట్టిని శాలువాతో సత్కరించి, ఆహ్వాన పత్రికను అందించారు.



# సంపాదకీయం

## ఈ బంగారు తల్లులు ఎందరికో స్ఫూర్తి



ఇటీవల జపాన్‌లోని ఐచీ నగోయాలో అట్టహాసంగా ముగిసిన ఆసియా క్రీడల్లో భారత్ అత్యద్భుతమైన ప్రదర్శన కనబర్చింది. భారత క్రీడాకారులు 21 బంగారు పతకాలు సహా మొత్తం 85 పతకాలు సాధించి 140 కోట్ల మంది భారతీయులు గర్వపడేలా చేశారు. 2022లో చైనాలో జరిగిన ఆసియా క్రీడల్లో సత్తా చాటినట్లుగానే, ఈసారి జపాన్ ఏషియాడ్‌లోనూ మనవాళ్లు అదరగొట్టారు. గత దశాబ్దకాలంగా భారతదేశంలో క్రీడాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, అందిస్తున్న ప్రోత్సాహం కారణంగా మన క్రీడాకారులు అంతర్జాతీయ వేదికలపై నిలకడ ప్రదర్శన కనబరుస్తున్నారు. 1982లో ఢిల్లీ వేదికగా జరిగిన ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలుచుకున్న భారత మహిళల హాకీ జట్టు.. 44 ఏళ్ల తర్వాత ఈ ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలుచుకుంది. 17 ఏళ్ల కుముద్ మహోద్.. ఆర్చరీ మహిళల విభాగంలో స్వర్ణం గెలుచుకుని.. 1998 నుంచి ఆసియా క్రీడల్లో ఆర్చరీలో కొరియా మహిళల ఆధిపత్యానికి చెక్ పెట్టారు.

తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా సుల్తాన్‌పూర్ అనే చిన్న గ్రామం నుంచి వచ్చిన చికిత తానిపర్తి.. కాంపౌండ్ ఆర్చరీలో బంగారు పతకాన్ని గెలుచుకోవడం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం. ఆ కుటుంబం పడిన శ్రమకు, చేసిన త్యాగాలకు ఈ విజయం గొప్ప బహుమానం. అద్భుతమైన టాలెంట్ ఉన్న చికిత.. హరియాణాలోని సోనిపత్‌లో ఉన్న స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా 'నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లో చేరి, కోచ్ వివేక్ కుమార్ ప్రోత్సాహంతో ఎంతో సాధన చేశారు. దీని ఫలితంగానే ఇవాళ ఆసియాడ్ ఆర్చరీలో భారత్ ఖాతాలో స్వర్ణం చేరింది. ఇదే విభాగం నుంచి విజయవాడ అమ్మాయి జ్యోతి సురేఖ స్వర్ణం సాధించి మరెందరికో ఆదర్శంగా నిలిచారు.

ఇక, 400 మీటర్ల హర్డిల్స్ పరుగులో విథియా రామరాజ్ 42 ఏళ్ల నేషనల్ రికార్డును బద్దలు కొట్టారు. 1984 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో పీటీ ఉష రికార్డును అధిగమించారు. ఇలాంటి ఎన్నో కుటుంబాల కృషి ఫలితమే ఇవాళ మెరికల్లాంటి క్రీడాకారులు అంతర్జాతీయ వేదికలపై మన త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడిస్తున్నారు. మనందరం గర్వపడేలా చేస్తున్నారు. భారత్ సాధించిన 21 బంగారు పతకాల్లో సగం పతకాలను మహిళలే సాధించారు. వీరేమీ సకల సౌకర్యాలున్న నేపథ్యం నుంచో, బాగా డబ్బున్న కుటుంబాల నుంచో రాలేదు. వీరిలో ఉన్న ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించి.. వారి పరిస్థితులు సహకరించకపోయినా.. కష్టనష్టాలకు ఓర్చి ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకుని వీరికి క్రీడల్లో శిక్షణ అందించారు.

క్రీడాకారుల కృషికి.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. ఖేలో ఇండియా, టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (టాప్స్), టార్గెట్ ఏషియన్ గేమ్స్ గ్రూప్ (టాగ్++) వంటి పథకాల ద్వారా అండగా నిలిచింది. టాప్స్ పథకంలో భాగంగా వారికి జాతీయ కోచింగ్ క్యాంపుల్లో శిక్షణ, అంతర్జాతీయ స్థాయి ట్రైనింగ్ సెషన్స్‌తో పాటు విదేశాల్లోనూ శిక్షణ అందిస్తోంది. అవసరమైనచోట విదేశీ నిపుణులను, కోచ్‌లను, సపోర్టింగ్ స్టాఫ్‌ను నియమిస్తోంది. అవసరమైన క్రీడాసామగ్రిని, శిక్షణ వసతులను సమకూర్చుతోంది. అంతేకాదు, ఖేలో ఇండియా పథకం ద్వారా 2,786 మంది క్రీడాకారులను వెన్నంటి ప్రోత్సహిస్తోంది.

ఈ ఆసియా క్రీడల్లో మన మహిళా క్రీడాకారులు.. ఆర్చరీ, హాకీ, క్రికెట్, అథ్లెటిక్స్‌లోనే కాకుండా అనేక క్రీడల్లో తమ సత్తా చాటారు. గోల్ఫ్‌లో ప్రణవి ఉర్స్, బాక్సింగ్‌లో పర్వీన్ హుడా, లవ్లీనా బోర్గోహైన్, షూటింగ్‌లో నీరూ ధాండాతో పాటు టీం, మిక్స్‌డ్ ఈవెంట్లలోనూ మహిళా క్రీడాకారులు అద్భుతంగా రాణించారు.

దేశ ప్రాధాన్యతాంశాల్లో స్పోర్ట్స్‌కు కూడా కేంద్రం పెద్దపీట వేసింది. తాజా ఆసియాడ్ ఫలితాల నేపథ్యంలో మరింత ఉత్సాహంతో ముందడుగేయనుంది. అంతర్జాతీయ క్రీడల్లో మన ఆటగాళ్లు మెరుగైన ఫలితాలు సాధించేందుకు నిరంతరం అండగా నిలబడుతూనే ఉంటుంది. అహ్మదాబాద్‌లో 2030లో కామన్‌వెల్త్ గేమ్స్ జరగనున్నాయి. అలాగే 2036 ఒలింపిక్స్ క్రీడలను భారత్‌లో నిర్వహించాలన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ కల నెరవేరే దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఒలింపిక్స్ నిర్వహణ కోసం భారత్‌తో పాటుగా మరో 6 దేశాల బిడ్స్‌ను పరిశీలిస్తున్నట్లు అంతర్జాతీయ ఒలింపిక్స్ సంఘం స్పష్టం చేసింది.

కాగా, రానున్న ఒలింపిక్ క్రీడల్లో, అంతర్జాతీయ పోటీల్లో సాధ్యమైనన్ని ఎక్కువ ఈవెంట్లలో మన క్రీడాకారులు పాల్గొనాలని 80వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధానమంత్రి మోదీ సూచించారు. ఒలింపిక్ క్రీడల్లో దాదాపు 40 స్పోర్ట్స్, దాదాపు 325 ఈవెంట్లు ఉంటే, ఇందులో కనీసం మూడింట రెండొంతుల ఈవెంట్లలో కూడా భారతదేశం పాల్గొనలేకపోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొన్నింటిలో కనీసం అర్హత కూడా సాధించలేకపోతున్నామన్నారు. 2036 నాటికి అన్ని క్రీడాంశాలపై దృష్టి సారించాలని యువతకు మోదీ పిలుపునిచ్చారు. దీంతో ప్రధానమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారి సామర్థ్యాలకు సానబెట్టి 2036 ఒలింపిక్స్‌లో భారతదేశం వీలైనన్ని ఎక్కువ పతకాలను సాధించే దిశగా.. క్రీడామంత్రిత్వ శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రపంచ క్రీడాపటంలో భారత్ అగ్రస్థానంలో నిలవాలంటే.. అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడం, వారికి మెరుగైన శిక్షణ అందించడం, శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడం అవసరం. ఇందుకోసం అన్ని వ్యవస్థల సమన్వయంతో క్రమబద్ధంగా ముందుకు సాగాలి.

క్రీడలు, యువజన వ్యవహారాలకు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న బడ్జెట్ గత 12 ఏళ్లలో దాదాపు 4 రెట్లు పెరిగింది. 2013--14లో రూ.1,219 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది రూ.4,480 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. భారత క్రీడా రంగాన్ని సమూలంగా మార్చే లక్ష్యాల్లో భాగంగా 2026--27 నుంచి 2030--31 వరకు 'ఖేలో ఇండియా' పథకాన్ని కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రూ.29,054 కోట్లు కేటాయించింది. అథ్లెట్లు, పారా--అథ్లెట్లకు సహకారం అందిస్తూనే, ఆదివాసీ క్రీడలు, వెనుకబడిన ప్రాంతాల్లోని క్రీడాకారులకు అండగా నిలిచేందుకు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టేలా ఈ పథకాన్ని అమలు చేస్తోంది. క్రీడల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు 2021లో ప్రారంభించిన 'ఖేలో ఇండియా మహిళల (అస్మిత) లీగ్' ద్వారా ఇప్పటివరకు 700 నగరాల్లో, 38 ఈవెంట్లలో 3,500కు పైగా పోటీలు జరిగాయి. ఇందులో 6 లక్షలకు పైగా మహిళా క్రీడాకారులు పాల్గొన్నారు. ఇవన్నీ భారత క్రీడాప్రతిభను వెలికితీస్తూ, వారిని దేశానికి ప్రాతినిధ్యం వహించేలా ప్రోత్సహించేందుకు మోదీ సర్కారు చేపడుతున్న కార్యక్రమాలకు కొన్ని ఉదాహరణలు మాత్రమే.

ఐచీ నగోయా ఆసియాగేమ్స్, స్కాట్లాండ్‌లో జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ విజయాలు, మన మహిళా క్రీడాకారుల అద్భుత ప్రదర్శన.. క్రీడా రంగంలో భారత్ మరిన్ని శిఖరాలను అధిరోహించేందుకు స్ఫూర్తిగా నిలుస్తాయి. ఈ విజయాల వెనుక క్రీడాకారుల కఠోర సాధన ఉంది, తల్లిదండ్రుల త్యాగం ఉంది, శిక్షకుల కృషి ఉంది. అందుకు తోడైన ప్రభుత్వ ప్రోత్సాహం కూడా ఉంది.

భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన, పతకాలు సాధించిన మన బంగారు తల్లులు.. తమలాంటి లక్షలాది బాలికలకు 'నేనూ సాధించగలను' అనే నమ్మకాన్ని అందించారు. ఆ నమ్మకానికి అవకాశాలు కల్పించడం, ఆ అవకాశాలను విజయాలుగా మలచడం మనందరి బాధ్యత. ఇవాళ దేశం గర్వించేలా ఆడిన ఈ ఆడబిడ్డల స్ఫూర్తితో.. రేపు మరెందరో బాలికలు, యువతులు ప్రపంచం గర్వించేలా ఎదగాలి. వారి మెడలో పతకం మెరిసిన ప్రతిసారీ.. భారతదేశ కీర్తి కిరీటంలో మరో మణి చేరాలి. ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంలో.. అక్టోబర్ 7న ఢిల్లీలో నిర్వహించిన బహిరంగ సభలో.. ప్రధానమంత్రి మోదీ 'వి విల్ డూ ఇట్' (మనం చేయగలం) అనే స్ఫూర్తిమంత్రాన్ని మనకిచ్చారు. దీని ప్రేరణతో మనమంతా కలిసి

## హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీల్లో ప్రతి వార్డుకు రూ.5 లక్షల నిధులు

మొదటిపేజీ తరువాయి

హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి వార్డు అభివృద్ధికి రూ.5 లక్షల చొప్పున నిధులు కేటాయించనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపల్ పాలకవర్గాల సభ్యులు , ముఖ్య నాయకులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీల అభివృద్ధి, వార్డుల వారీగా ప్రజా సమస్యలు, మౌలిక వసతుల కల్పన, సాగునీటి పరిస్థితులు తదితర అంశాలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మున్సిపాలిటీలకు ప్రత్యేక నిధులు ప్రస్తుతం అందుబాటులో లేనప్పటికీ, ప్రతి వార్డులో అత్యవసర అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.5 లక్షల చొప్పున నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల అంతర్గత నిధుల కేటాయింపులో పరిమితులు ఉన్నప్పటికీ, అభివృద్ధి పనులకు నిధుల కొరత అడ్డంకిగా మారకుండా కృషి చేస్తానన్నారు.

### ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నా

రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో పనిచేసే అవకాశం తనకు లభించిందని, ఆ బాధ్యతలకు తగిన విధంగా ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఎంతటి బాధ్యతల్లో ఉన్నప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండేది తానేనని స్పష్టం చేశారు.

వరుసగా ఏడుసార్లు ప్రజాప్రతినిధిగా ఎన్నికైనప్పటికీ హైదరాబాద్‌లో అద్దె ఇంట్లోనే నివసిస్తున్నానని, వ్యక్తిగత ప్రయోజనాల కంటే ప్రజాసేవకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నానని తెలిపారు.

తనకున్న సమయాన్ని పూర్తిగా ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి, తనకు అప్పగించిన శాఖల సమర్థ నిర్వహణ కోసం వినియోగిస్తున్నానన్నారు. ఒక్క గంట కూడా సెలవు తీసుకోకుండా ప్రజల కోసమే తపిస్తున్నానని చెప్పారు.

### ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పనిచేయాలి

మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు తమ తమ స్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి సూచించారు. ప్రతి ఒక్కరూ తమ పాత్రను సమర్థంగా నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

## తిరుమలను వ్యాపార కేంద్రంగా మారిస్తే ఊరుకోం:

మొదటిపేజీ తరువాయి

తిరుమల: తిరుమలలో ఉండే ప్రతి రాయి, చెట్టూ అన్నీ స్వామివారికే సొంతమని తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి అన్నారు. మైసూరు మహారాజులు విరాళంగా అందించిన 7.5 ఎకరాల్లో యాత్రికుల సౌకర్యార్థం కర్ణాటక ప్రభుత్వం వసతి గదులు నిర్మించింది. సత్రాల నిర్వహణను టూరిజానికి బదలాయించేలా కర్ణాటక క్యాబినెట్ శుక్రవారం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదని భాను ప్రకాశ్‌రెడ్డి విమర్శించారు. ధార్మికక్షేత్రాన్ని వ్యాపార కేంద్రంగా మారిస్తే ఊరుకోబోమని, ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కర్ణాటక ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## మౌలిక వసతుల కల్పనే లక్ష్యం: మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి

ఖమ్మం (కమాన్ బజార్): ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 9,12,13,14వ డివిజన్ల పరిధిలోని మధురానగర్‌లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ నగర అభివృద్ధి, ప్రజల ఐక్యతపై కీలక వ్యాఖ్యలు చేశారు. నగరంలోని కొన్ని ప్రాంతాలకే పరిమితం కాకుండా, ప్రతి డివిజన్‌లోనూ సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పారు. కేవలం ప్రభుత్వ యంత్రాంగంతోనే కాదు.. పౌరుల పూర్తి సహకారం, భాగస్వామ్యం ఉన్నప్పుడే నగరంలో సంపూర్ణ పరిశుభ్రత సాధ్యమవుతుందన్నారు. ఖమ్మం నగరంలో అన్ని మతాలు, కులాలకు చెందిన ప్రజలు ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా కలిసికట్టుగా, ఆనందంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## బంగారం దుకాణంలో సైనైడ్ తిని చిన్నారి మృతి



హైదరాబాద్: చింతల్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. బంగారం దుకాణంలో సైనైడ్ తిని రెండేళ్ల చిన్నారి మృతి చెందింది. జీడిమెట్ల ఠాణా పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 7న బంగారం కొనుగోలుకు తల్లిదండ్రులతో కలిసి చిన్నారి (2) వెళ్లింది.బంగారం స్వచ్ఛత పరీక్షకు ఉపయోగించే సైనైడ్‌ను టేబుల్‌పై దుకాణం నిర్వాహకులు ఉంచారు. అదే సమయంలో సైనైడ్‌ను పొరపాటున తిన్న చిన్నారి.. అపస్మారక స్థితిలోకి వెళ్లింది. చిన్నారిని సమీప ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందింది. తమకు న్యాయం చేయాలంటూ బంగారం దుకాణం ఎదుట బంధువులు ఆందోళన చేపట్టారు.

## అహోబిలంలో మహాలయ అమావాస్య పూజలు

ఆళ్లగడ్డ గ్రామీణం: నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో మహాలయ అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత ప్రహ్లాద వరద స్వామివార్లకు ఆలయముఖ ద్వార మండపంలో కొలువుంచి పంచామృతాలతో అభిషేకం చేశారు. పసుపు, చందనం, కర్పూరం వంటి లేపనాలు సమర్పించి ధూప దీపాలతో మహా మంగళహారతి అందించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి, భక్తులకు దర్శనం కల్పించారు. రాత్రి విశేషాలంకరణలో స్వామి, అమ్మవారు పల్లకిపై కొలువుదీరి ఆలయ తిరువీధుల్లో విహరించనున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు కిడాంబి వేణుగోపాలన్ ఆధ్వర్యంలో పూజలు జరిగాయ.

## దిల్లీలో నిరసనల వేళ..

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ శనివారం తమిళనాడులో పర్యటించారు. టీవీకే చీఫ్, ముఖ్యమంత్రి విజయ్ తో భేటీ అయ్యారు. విజయ్ నివాసంలో ఈ సమావేశం జరిగిందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

విజయ్-రాహుల్ గంటపాటు పలు రాజకీయ అంశాలపై చర్చించారు. తర్వాత వారిద్దరు కలిసి సమీపంలోని కేఫ్‌కు వెళ్లారు. ఈ భేటీ అనంతరం రాహుల్ హోటల్‌కు వెళ్లిపోయారు. సాయంత్రం చెన్నైలోని ఐలాండ్ గ్రౌండ్స్‌లో జరగనున్న 'ఛాత్రోన్ కీ గూంజ్' (విద్యార్థుల గళం) కార్యక్రమంలో పాల్గొననున్నారు.

జన్‌జీకి కావాల్సింది.. ఈ ఎమర్జెన్సీ కాదు: శశిథరూర్

కొన్నిరోజులుగా కాంగ్రెస్ సహా ఇండియా కూటమి విపక్ష నేతలు దేశ రాజధాని దిల్లీలో నిరసనలు చేస్తున్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని వారంతా పట్టుబడుతున్నారు. ఈ ఆందోళనలకు రాహుల్ నేతృత్వం వహిస్తున్నారు. టీవీకే పార్టీ ఇండియా కూటమిలో భాగమైనప్పటికీ.. దిల్లీలో నిరసనల విషయంలో మాత్రం దూరంగానే ఉంటూ వస్తోంది. ఈ నేపథ్యంలోనే విజయ్ (ఎఱయిఖఎ)తో రాహుల్ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశ రాజధానిలో సీజేపీ చేపట్టిన నిరసన కార్యక్రమాలను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. సీజేపీకి మద్దతుగా నిరసనలు తెలుపుతున్న విపక్ష నేతలను కట్టడి చేస్తున్నారు. ఈ క్రమంలో సౌత్ అవెన్యూలోని ఓ బస్టాప్ వద్ద నిరసన తెలుపుతున్న టీఎంసీ చీఫ్ మమతా బెనర్జీ (మీఖఎఘ్ఖ దీఖఅవతీయవవ) సహా ఆమె పార్టీ నేతలు డెరెక్ ఓబ్రియన్, డోలా సేన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీసు వాహనంలో అక్కడి నుంచి తరలించారు.

## దిల్లీ ఆందోళనలు

మొదటిపేజీ తరువాయి

ఏఐఎస్ఏ చీఫ్ నేహా బోరా, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జాతీయ కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్యతోపాటు సామాజిక కార్యకర్తలు ప్రశాంత్ భూషణ్, యోగేంద్ర యాదవ్‌లను ఐఎన్ఏ మార్కెట్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఆకాశవాణి, జంతర్ మంతర్ వద్ద నిరసన చేస్తున్న వారిని నిలువరించేందుకు పోలీసులు ప్రయత్నించగా.. వారిపై ఆందోళనకారులు రాళ్ల దాడి చేసినట్లు సమాచారం. దీంతో ఆ ప్రాంతాల్లో కొంత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

### పోలీసుల అదుపులో కేజ్రీవాల్..

సీజేపీ పిలుపు మేరకు నిరసనలో పాల్గొనేందుకు ప్రయత్నించిన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంటి నుంచి జంతర్ మంతర్‌కు ర్యాలీగా వెళ్తున్న సమయంలో అడ్డుకొని అక్కడి నుంచి తీసుకెళ్లారు. అయితే, పోలీసు చర్యలను ఆప్ తీవ్రంగా ఖండించింది. మూడుసార్లు దిల్లీ సీఎంగా సేవలందించిన వ్యక్తితో పోలీసులు దారుణంగా వ్యవహరిస్తారా? అని ఆప్ నేత ఆతిశీ ప్రశ్నించారు.

సీఈసీకి వ్యతిరేకంగా ఆమ్‌ఆద్మీపార్టీ చండీగఢ్‌లో ఆందోళనలు చేపట్టింది. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మనీశ్ సిసోదియా సహా పలువురు నేతలను అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శ్రీనగర్‌లోనూ నేషనల్ కాంగ్రెస్, పీడీపీ నేతలు ర్యాలీ నిర్వహించగా పోలీసులు అడ్డుకున్నారు.

సీజేపీ ఆందోళనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సెంట్రల్ దిల్లీలో ఆంక్షలు కొనసాగుతున్నాయి. నిర్దేశిత ప్రాంతాల్లో వాహన రాకపోకలను పోలీసులు నియంత్రిస్తున్నారు. ఈ క్రమంలో తుగ్లక్ రోడ్డు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుంచి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం:

మొదటిపేజీ తరువాయి

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు (జష్త్రుఅనతీఖఘఎబ) వెల్లడించారు. కూటమి అభ్యర్థుల గెలుపు బాధ్యత ఇన్‌ఛార్జ్ మంత్రులదేనని స్పష్టంచేశారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసిన తరువాత సహచర మంత్రులతో సీఎం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. నవంబర్ 15 నాటికి ఎన్నికలు పూర్తి చేసి, రెగ్యులర్ పాలనలోకి వెళ్లాలన్నారు. స్థానిక ఎన్నికల్లో 100శాతం గెలవాల్సిందేనని చెప్పారు. మంత్రులు మరింత చురుగ్గా ఉండటంతోపాటు, కూటమి అభ్యర్థుల విజయానికి ఏవిధంగా ముందుకెళ్లాలన్న దానిపై దిశానిర్దేశం చేశారు.

## జగన్ అక్రమాస్తుల కేసులపై హైకోర్టులో ఈడీ పిటిషన్



హైదరాబాద్: జగన్ అక్రమాస్తుల కేసులపై తెలంగాణ హైకోర్టులో ఈడీ పిటిషన్ దాఖలు చేసింది. రోజువారీ విచారణ జరిపి వేగంగా తేల్చాలని పిటిషన్‌లో పేర్కొంది. జగన్ సహా నిందితులందరినీ వ్యక్తిగతంగా హాజరయ్యేలా ఆదేశించాలని కోరింది. సీబీఐ కోర్టులో 9 ఈడీ ఛార్జిషీట్లు పదేళ్లుగా పెండింగ్ ఉన్నాయని పిటిషన్‌లో పేర్కొంది. సీబీఐ కోర్టులో డిశ్చార్జి పిటిషన్లు తేలకపోవడంతో విచారణ ముందుకు వెళ్లడం లేదని తెలిపింది. ఆర్థిక నేరాలను దేశ ఆర్థిక ఆరోగ్యానికే ముప్పుగా పరిగణించాలని కోర్టుకు విజ్ఞప్తి చేసింది. జగన్ కేసులు త్వరగా తేల్చాలని గతంలోనూ ఈడీ పిటిషన్ దాఖలు చేసినట్లు హైకోర్టు గుర్తించింది. హరిరామజోగయ్య, ఇతరుల పిటిషన్లతో కలిపి ఈడీ పిటిషన్ జతచేయాలని ఆదేశించింది. అన్ని పిటిషన్లను కలిపి ఈ నెల 13న విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది.

## పాకల బీచ్‌లో విషాదం.. ఇద్దరు యువకుల మృతి

సింగరాయకొండ: ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకల బీచ్‌లో విషాదం చోటు చేసుకుంది. సముద్రంలో స్నానానికి దిగిన ఇద్దరు యువకులు మృతి చెందగా.. మరో ఇద్దరు గల్లంతయ్యారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మార్కాపురం జిల్లా కనిగిరి మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన 65 మంది పలు వాహనాల్లో సముద్ర తీరానికి వచ్చారు. వారిలో ఏడుగురు సముద్రంలో స్నానం చేస్తుండగా.. అలల ఉద్ధృతికి కొట్టుకుపోయారు. నారాయణ, విష్ణు అనే యువకులు గల్లంతుకాగా.. మరో ఐదుగురిని స్థానిక మత్స్యకారులు, మెరైన్ పోలీసులు ఒడ్డుకు

# సదాశివపేట పట్టణం లోని సిద్దాపూర్ రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపాలి: జగ్గారెడ్డి, నిర్మల..

- కూల్చివేతలు లేకుండా, పాన్ షాప్ లు, పూల దుకాణాలు,మటన్,చికెన్ దుకాణాలకు ఇబ్బంది కలగకుండా పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మించాలి
- అక్టోబర్ 30లోగా అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచన..





అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ స్టేట్ కోఆర్డినేటర్ బి. సంగమేశ్వర్)
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని సిద్దాపూర్ రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అధికారులను ఆదేశించారు. నిర్మల జగ్గారెడ్డితో కలిసి ఆయన సిద్దాపూర్ రోడ్డును పరిశీలించారు. ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులతో రోడ్డు నిర్మాణం, వర్షపు నీటి పారుదల, కల్వర్టులు, డ్రైనేజీ పనులపై సమీక్ష నిర్వహించారు. మెయిన్ రోడ్డు నుంచి సిద్దాపూర్ కాలనీ చివరి వరకు పలుమార్లు పనులు చేపట్టినా రోడ్డు సమస్య పరిష్కారం కాకపోవడంపై జగ్గారెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. 2004లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సిద్దాపూర్ రోడ్డు వేయించానని గుర్తుచేశారు. గత పదేళ్లలో ఈ రోడ్డు విషయంలో ఏం జరిగిందో తెలియదన్నారు. ఇకపై సిద్దాపూర్ రోడ్డు సమస్య పదేపదే చర్చకు రాకుండా పటిష్ఠంగా పనులు చేపట్టాలని సూచించారు. మెయిన్ రోడ్డు నుంచి సిద్దాపూర్ ఈద్గా వరకు సుమారు 1.5 కిలోమీటర్ల మేర పూర్తిస్థాయిలో సీసీ రోడ్డు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని తెలిపారు. డిగ్రీ కళాశాల నుంచి మెయిన్ రోడ్డు జంక్షన్ వరకు సాంకేతికంగా సరైన లెవల్స్ తీసుకుని, వరద నీరు, డ్రైనేజీ నీరు సక్రమంగా వెళ్లేలా రోడ్డు నిర్మించాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రారంభం నుంచి చివరి వరకు ఎక్కడా వర్షపు నీరు నిలవకుండా డ్రైన్లు, అవసరమైన చోట్ల కల్వర్టులు ఏర్పాటు చేయాలన్నారు. కల్వర్టులు అవసరమైన ప్రాంతాలను జగ్గారెడ్డి, నిర్మల స్వయంగా పరిశీలించారు. రోడ్డు వెడల్పు, అందుబాటులో ఉన్న స్థలాన్ని టేపుతో కొలిచి మరీ పరిశీలించారు.కూల్చివేతలు లేకుండా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. 30 అడుగుల వెడల్పు ఉన్నచోట 30 అడుగులు, 40 అడుగులు ఉన్నచోట 40 అడుగులు, 60 అడుగులు అందుబాటులో ఉన్నచోట 60 అడుగుల మేర రోడ్డు నిర్మించాలని చెప్పారు. తనకు తెలియజేయకుండా సిద్దాపూర్ రోడ్డులో ఏ డబ్బానూ తొలగించవద్దని స్పష్టం చేశారు. చిరు వ్యాపారులు, పాన్‌షాపులు, పూల దుకాణాలు, మటన్, చికెన్ దుకాణాలకు ఇబ్బంది కలగకుండా పనులు జరగాలన్నారు. సిద్దాపూర్ కూడలిలో ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా జంక్షన్ అభివృద్ధి చేయాలని సూచించారు. మధ్యలో విగ్రహం ఏర్పాటుకు అనువుగా సర్కిల్ రూపకల్పన చేయాలని చెప్పారు. రోడ్డు పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సిద్దాపూర్ రోడ్డు పనులకు సంబంధించి రూ.2 కోట్ల నిధులు మిగిలి ఉన్నాయని, మున్సిపాలిటీలో టీఎఫ్ఐడీసీకి చెందిన మరో రూ.5 కోట్ల నిధులు కూడా అందుబాటులో ఉన్నాయని సమీక్షలో ప్రస్తావించారు. కలెక్టర్‌తో సమావేశం అనంతరం సంబంధిత శాఖల సమన్వయంతో పనులను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. సరైన లెవల్స్, డ్రైన్లు, కల్వర్టులతో కూడిన 1.5 కిలోమీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి అక్టోబర్ 30లోగా అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణం, మండలంలోని సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు రోజూ ఒక ప్రాంతంలో పర్యటిస్తానని జగ్గారెడ్డి తెలిపారు. త్వరలో ఊబ చెరువును పరిశీలిస్తానన్నారు.

# 18వ శతాబ్దం నుంచి వెలుగులోకి వచ్చిన చింతల వెంకటేశ్వర స్వామి దేవస్థానం

- కొలిచిన భక్తులకు కొంగుబంగారంగా కలియుగ వైకుంఠనాథుడు



కొందుర్గ్ అక్టోబర్ 11(సందేశం టైమ్స్):
రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం వెంకిర్యాల గ్రామ రెవెన్యూ పరిధిలోని దక్షిణ భాగంలో కొలువుదీరిన చింతల వెంకటేశ్వర స్వామి దేవస్థానం సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోంది. స్థానికుల విశ్వాసాల ప్రకారం, సుమారు 18వ శతాబ్దం నుంచి ఈ ఆలయం విశేష ప్రాచుర్యం పొందింది. వ్యవసాయ పనులు చేస్తున్న సమయంలో ఓ రైతుకు వెంకటేశ్వర స్వామివారి శిలా విగ్రహం బయటపడినట్లు చెబుతారు. ఆ విగ్రహాన్ని పరిసర ప్రాంతాల్లో ఎక్కడ ఉంచినా, మరుసటి రోజు తిరిగి అదే పవిత్ర స్థలంలో కనిపించడంతో స్వామివారికి మహిమలు ఉన్నాయని స్థానికులు విశ్వసించేవారని ప్రతీతి. దీంతో అప్పటి ప్రజలు చిన్నపాటి ఆలయాన్ని నిర్మించి స్వామివారిని పూజించడం ప్రారంభించినట్లు చెబుతారు. అనంతరం 1991లో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి వచ్చిన ఈ దేవస్థానంలో నూతన ఆలయాన్ని నిర్మించి, వేద సంప్రదాయాల ప్రకారం నిత్య పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ నిర్వహణ, నిత్య ధూపదీప నైవేద్యాల కోసం ప్రాచీన కాలం నుంచే 23 ఎకరాల 18 గుంటల భూమిని కేటాయించినట్లు స్థానిక సమాచారం. ఈ భూమిని ప్రతి సంవత్సరం రైతులకు కౌలుకు ఇచ్చి, తద్వారా వచ్చే ఆదాయాన్ని దేవస్థాన నిర్వహణకు వినియోగిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో సుమారు 10 ఎకరాల్లో చింత చెట్లు ఉండటంతో ఈ క్షేత్రానికి చింతల వెంకటేశ్వర స్వామి దేవస్థానం అనే పేరు ప్రసిద్ధి చెందింది. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ ఆలయంలో అర్చకులు విజయ్ కుమార్ ప్రతిరోజూ స్వామివారికి ధూపదీప నైవేద్యాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ ఈఓ శ్రీనివాస శర్మ, చైర్మన్ రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జనవరి 13 నుంచి ఐదు రోజులపాటు స్వామివారి వార్షిక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఉత్సవాల్లో భాగంగా గ్రామీణ సంప్రదాయాలకు అనుగుణంగా ప్రత్యేక పూజలు, బండ్లు, బోనాల కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. ఈ దేవస్థాన విశాల ప్రాంగణంలో గ్రామదేవత మైసమ్మ తల్లి ఆలయం, హనుమాన్ దేవాలయం కూడా ఉన్నాయి. భక్తుల విశ్వాసానికి, గ్రామీణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న ఈ చింతల వెంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రాన్ని సందర్శించి స్వామివారి ఆశీస్సులు పొందాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు.
9

# బోరంచ నల్లపోచమ్మ ఆలయంలో అక్టోబర్ 11 నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు

మానూర్, అక్టోబర్ 11(సందేశం టైమ్స్ ప్రతినిధి )
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండలం బోరంచ గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్లపోచమ్మ దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శివరుద్రప్ప శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పది రోజులపాటు అమ్మవారికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, వివిధ రూపాల్లో అలంకరణలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 11న బాలా త్రిపుర సుందరి దేవి, 12న గాయత్రి దేవి, 13న అన్నపూర్ణ దేవి, 14న మంగళ గౌరీ దేవి, 15న లలితా దేవి, 16న సరస్వతీ దేవి, 17న మహాలక్ష్మీ దేవి, 18న దుర్గాదేవి, 19న మహిషాసుర మర్దిని దేవి, 20న రాజరాజేశ్వరి దేవి అలంకరణల్లో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ప్రతిరోజూ ఉదయం 11 గంటలకు సామూహిక కుంకుమార్చన, 11.45 గంటలకు మహా నివేదన నిర్వహించి, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతిరోజూ సాయంత్రం 4.30 గంటలకు పండితులచే ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అక్టోబర్ 20న మంగళవారం సాయంత్రం 6 గంటలకు శమీ పూజ నిర్వహించి శరన్నవరాత్రి మహోత్సవాలను ముగించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక



సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అధికారులు కోరారు.
6

# హత్నూర పాఠశాలలో ఘనంగా బతుకమ్మ, కోలాటం సంబరాలు

హత్నూర, అక్టోబర్ 11 (సందేశం టైమ్స్):



సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గోవింద్‌రాజ్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ, దసరా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో చిన్నారులు రంగురంగుల పట్టు పరికిణీలతో ముస్తాబై, వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను తలపై పెట్టుకుని, చేతిలో కోలాటం కర్రలతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. విద్యార్థుల ఆటపాటలు, కోలాటం ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడంతోపాటు, మన సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యశోద, ఉపాధ్యాయురాలు సవిత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు

అల్లాదుర్గం మండల్ అక్టోబర్ 11సందేశం టైమ్స్ ప్రతినిధి:



మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల్ లో శనివారం అమావాస్యను పురస్కరించుకుని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మల్లికార్జున స్వామివారికి, శ్రీ శనిశ్వర సహిత ఆంజనేయ స్వామివారికి, బ్రహ్మసూత్ర శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది

# గర్భిణిని తరలిస్తుండగా మార్గమధ్యంలో పంచరైన 108 అంబులెన్స్

అప్రమత్తమైన పైలెట్.. జోగిపేట నుంచి మరో అంబులెన్స్ రప్పించి ఆసుపత్రికి తరలింపు

అందోల్,అక్టోబర్ 11 (సందేశం టైమ్స్):





అందోల్ ప్రతినిధి అత్యవసర సమయంలో గర్భిణిని ఆసుపత్రికి తరలిస్తుండగా 108 అంబులెన్స్ మార్గమధ్యంలో పంచరైంది. దీంతో గర్భిణిని ఆసుపత్రికి చేర్చే క్రమంలో కొంతసేపు ఇబ్బంది ఎదురైంది.వివరాల్లోకి వెళ్తే.. శనివారం మధ్యాహ్నం సంగారెడ్డి జిల్లా పుల్కల్ నుంచి గర్భిణిని ప్రసవం కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్‌లో తరలిస్తున్నారు. ఈ క్రమంలో తాడ్దాన్‌పల్లి చౌరస్తా సమీపంలోని టోల్‌గేట్ వద్దకు చేరుకోగానే అంబులెన్స్ టైరు పంచరైంది.వెంటనే అప్రమత్తమైన అంబులెన్స్ పైలెట్ జోగిపేట నుంచి మరో 108 అంబులెన్స్‌ను రప్పించారు. అనంతరం గర్భిణిని మరోఅంబులెన్స్‌లోకిమార్చిసంగారెడ్డిప్రభుత్వఆసుపత్రికితరలించారు.అంబులెన్స్‌ల నిర్వహణపై దృష్టిసారించాలి అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించే 108 అంబులెన్స్‌లను అధికారులు ఎప్పటికప్పుడుతనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. వాహనాల కండిషన్, టైర్లస్థితి, సాంకేతిక పనితీరును క్రమం తప్పకుండా పరిశీలించి,అత్యవసర సమయాల్లో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలుతీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
1

# జోగిపేటలో ఉచిత పోలీసు శిక్షణకు 120 మంది ఎంపిక

- ఎంపిక పరీక్షకు 265 మంది అభ్యర్థుల హాజరు



**జోగిపేట, అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి అందోల్ నియోజకవర్గం ఇంచార్జి కే మల్లేశం గౌడ్ ):**
సంగారెడ్డి జిల్లా జోగిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలీసు ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ అందించేందుకు శనివారం ఎంపిక పరీక్ష నిర్వహించారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన ఈ పరీక్షకు మొత్తం 390 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 265 మంది హాజరయ్యారు. ఎంపిక పరీక్ష ద్వారా 120 మంది అభ్యర్థులను ఎంపిక చేయగా, వారికి షేర్ ఇండియా సంస్థ సౌజన్యంతో ఉచిత బోధనతో పాటు స్టడీ మెటీరియల్ అందించనున్నారు. ఎంపికైన అభ్యర్థులకు జోగిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 45 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నారు. ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని ఎంపికైన నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకుని పోలీసు ఉద్యోగాలు సాధించే దిశగా కృషి చేయాలని జోగిపేట సీఐ అనిల్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, జోగిపేట సీఐ అనిల్ కుమార్, జోగిపేట ఎస్ఐ గిరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా న్యూ బోధి స్కూల్లో బతుకమ్మ సంబరాలు...




**అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ - స్టేట్ కోఆర్డినేటర్ బి. సంగమేశ్వర్)**

సంగారెడ్డి: సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని న్యూ బోధి స్కూల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు సెలవులు రావడంతో ముందుగానే బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను విద్యార్థినిలు మరియు టీచర్స్ ప్రతి సంవత్సరం ఎంతో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ పండుగ విశిష్టతను చాటిచెప్పేలా న్యూ బోధి స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ బద్ధంగా బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ బోధి స్కూల్ ప్రధాన ప్రధానోపాధ్యాయులు లింగం సార్, కరస్పాండెంట్ రవికుమార్ సార్, టీచర్స్, విద్యార్థులు, పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా కేంద్రంలో 2కే రన్



**అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత ప్రజా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన జరిగి పది సంవత్సరాలు గడిచిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రివర్యులు సూర్యపేట శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి పిలుపు మేరకు శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈరోజు ఉదయం 2కే రన్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు అందరూ కలిసి పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వంలో 33 జిల్లాల ఏర్పాటు.. గద్వాల జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేర్పు

**- జోగులాంబ గద్వాల, అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం పరిపాలనా వికేంద్రీకరణలో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో రాష్ట్రంలో 33 జిల్లాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేశారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. కురువ విజయ్ కుమార్ పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల సన్మాన సభను ఘనంగా నిర్వహించారు. నాగర్ దొడ్డి వెంకట్రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు, డా. కురువ విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. కేశవ్‌తో పాటు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 200 మందికి పైగా ఉద్యమకారులను శాలువాలతో సత్కరించి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వారు చేసిన పోరాటాలు, త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం డా. కురువ విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో ఉన్న గద్వాల



ప్రాంత ప్రజలు గతంలో జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు. ప్రజల అవసరాలు, ప్రాంతీయ ప్రాధాన్యతను గుర్తించిన కేసీఆర్ ప్రభుత్వం జోగులాంబ గద్వాల జిల్లాను ఏర్పాటు చేసి పరిపాలనను ప్రజలకు చేరువ చేసిందన్నారు. జిల్లా ఏర్పాటుతో ప్రభుత్వ కార్యాలయాలు, పరిపాలనా సేవలు స్థానికంగా అందుబాటులోకి రావడంతో పాటు ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. తెలంగాణలో కొత్త జిల్లాల ఏర్పాటు కేవలం పరిపాలనా విభజన మాత్రమే కాదని, ప్రాంతీయ అభివృద్ధికి అవకాశాలు కల్పించే నిర్ణయమని వివరించారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న జోగులాంబ గద్వాల జిల్లాకు ప్రత్యేక భౌగోళిక ప్రాధాన్యత ఉందని, జోగులాంబ జోన్ ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతానికి పరిపాలనా గుర్తింపు మరింత బలపడిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గద్వాల జిల్లా కేంద్రంలో కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలతో పాటు మెడికల్ కాలేజీ, నర్సింగ్ కళాశాల, ఐటీఐ కళాశాల వంటి విద్యా, వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని గుర్తుచేశారు. ఈ సదుపాయాలు స్థానిక ప్రజలకు సేవలను చేరువ చేయడంతో పాటు విద్యార్థులు, యువతకు అవకాశాలు కల్పించాయని అన్నారు. రైతాంగ అభివృద్ధికి సాగునీటి సదుపాయాలు కీలకమని, నెట్టెంపాడు ప్రాజెక్టుతో పాటు రూ.531 కోట్లతో గట్టు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని 2022లో ముందుకు తీసుకువచ్చినట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు సహా అనేక మంది ఉద్యమకారులు చేసిన పోరాటాలు, త్యాగాలు చిరస్మరణీయమని విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఉద్యమకారులకు సమాజంలో తగిన గౌరవం, గుర్తింపు లభించాలని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. భవిష్యత్తులోనూ తెలంగాణ ఉద్యమకారుల సేవలను గుర్తిస్తూ, వారి సంక్షేమానికి అండగా నిలిచే కార్యక్రమాలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి గుర్తుచేసిందని పేర్కొన్నారు.

# బతుకమ్మ వేడుకల్లో ప్రతిభావంతులైన బాలికలకు సన్మానం

- అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా 'బేటీ బచావో.. బేటీ పడావో' కార్యక్రమం

**మెదక్, అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. బతుకమ్మ వేడుకల్లో మహిళలు, బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొనే సందర్భాన్ని బాలికల గౌరవం, విద్య, భద్రత, సాధికారతపై అవగాహన కల్పించేందుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 11న నిర్వహించే అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'బేటీ బచావో.. బేటీ పడావో' (దీదీదూ) కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాలోని గ్రామ పంచాయతీల పరిధిలో ప్రతిభావంతులైన బాలికలను గుర్తించి సన్మాన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్య, క్రీడలు, కళలు, సాంస్కృతిక రంగాలు, నాయకత్వం తదితర విభాగాల్లో ప్రతిభ కనబరిచిన బాలికలను గుర్తించి గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాలు, అంగన్‌వాడీ సిబ్బంది, సంబంధిత శాఖల సమన్వయంతో సత్కరించాలని కోరారు. 'బతుకమ్మ పండుగ.. ఆడపిల్లల గౌరవానికి వేడుక' అనే సందేశంతో ప్రతి గ్రామంలో బాలికల ప్రతిభను గుర్తించడం, వారి ఆశయాలను ప్రోత్సహించడం, బాలికల విద్యకు ప్రాధాన్యత కల్పించడం, బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. బాలికలకు సమాన అవకాశాలు కల్పించడం, వారి హక్కులను పరిరక్షించడం, ఆత్మవిశ్వాసంతో ఎదిగేందుకు కుటుంబాలు, గ్రామ సమాజం సహకరించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. 'మన ఊరి



ఆడపిల్ల.. మన గౌరవం.. మన భవిష్యత్తు' అనే నినాదంతో బతుకమ్మ సాంస్కృతిక వేడుకలను బాలికల అభివృద్ధికి, సాధికారతకు వేదికగా మలచాలని జిల్లా సంక్షేమ అధికారి పిలుపునిచ్చారు.

# విద్యుత్ డిమాండ్ పైపైకి.. మెదక్ జిల్లాలో రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం

గత ఏడాది అక్టోబర్‌లో 282 మెగావాట్లు.. ఈ ఏడాది 567 మెగావాట్లకు పెరుగుదల.. రికార్డు డిమాండ్‌కు దీటుగా విద్యుత్ సరఫరామెదక్, అక్టోబర్ 111 (సందేశం టైమ్స్ ప్రతినిధి): మెదక్ జిల్లాలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగినప్పటికీ, అందుకు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని జిల్లా సూపరింటెండింగ్ ఇంజినీర్ నారాయణ నాయక్ తెలిపారు. విద్యుత్ అంతరాయాలపై వచ్చిన కథనాలపై స్పందిస్తూ శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం, పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ పెరిగిందని పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో గత ఏడాది అక్టోబర్‌లో 282 మెగావాట్లుగా ఉన్న విద్యుత్ డిమాండ్ ఈ ఏడాది అక్టోబర్‌లో 567 మెగావాట్లకు చేరిందని వెల్లడించారు. గత మార్చిలో వేసవి విద్యుత్ డిమాండ్ 506



మెగావాట్లను దాటిందని తెలిపారు. పెరుగుతున్న వ్యవసాయ, గృహ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సరఫరా వ్యవస్థను బలోపేతం చేసినట్లు వివరించారు. నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు అంతరాయాలను తగ్గించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ల వద్ద వోల్టేజీని మెరుగుపరిచేందుకు హైదరాబాద్ నుంచి 17 రెండు ఎంవీఏఆర్ కెపాసిటర్ బ్యాంకులను అత్యవసరంగా తరలించి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రామాయంపేట, దొంగల్ ధర్మారం, కుచాన్‌పల్లి సబ్‌స్టేషన్లలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచి ఓవర్‌లోడ్ సమస్యను పరిష్కరించామని చెప్పారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గృహ, వ్యవసాయ అవసరాలకు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రైతులు విద్యుత్ సరఫరాపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నారాయణ నాయక్ స్పష్టం చేశారు.

# కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో 18 కిలోల గంజాయి పట్టివేత..

**- రూ.9 లక్షల విలువైన గంజాయి స్వాధీనం..**

**- మధ్యప్రదేశ్‌కు చెందిన వ్యక్తి అరెస్ట్**

**అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి):** కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో ఎక్సైజ్ శాఖ జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 18 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న మధ్యప్రదేశ్‌కు చెందిన అశోక్ (26) అనే వ్యక్తిని అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.9 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.దసరా పండుగ నేపథ్యంలో అక్రమ మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. నాగవల్లి ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయి తరలిస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీనివాసులు నేతృత్వంలో కానిస్టేబుళ్లు అమృత్ రెడ్డి, శిరీష, రాజు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రైల్వే రక్షక దళం (ఆర్‌పీఎఫ్) సిబ్బంది సహకరించారు.తనిఖీల సమయంలో అనుమానాస్పదంగా కనిపించి అక్కడి నుంచి వెళ్లిపోయేందుకు ప్రయత్నించిన వ్యక్తిని అధికారులు తనిఖీ చేయగా, అతని వద్ద 18 కిలోల ఎండు గంజాయి లభించింది. దీంతో గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్టు చేశారు. ప్రాథమిక విచారణలో నిందితుడు ఒడిశాలోని టిట్లాగఢ్ ప్రాంతం నుంచి నాగవల్లి ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయిని తీసుకొని సోలాపూర్‌కు తరలిస్తున్నట్లు వెల్లడైందని అధికారులు తెలిపారు.అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఇవ్వండి దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. అక్రమ నాటుసారా తయారీ, విక్రయాలు, గంజాయి రవాణా, ఇతర మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే ఎక్సైజ్ అధికారులకు తెలియజేయాలని సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి కోరారు.సమాచారం అందించేందుకు టోల్‌ఫ్రీ



నంబర్ 1800 425 2523 కు కాల్ చేయవచ్చని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పండుగ సమయంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు.
3

# విషాదం.. కెమికల్ తాగి రెండేళ్ల చిన్నారి మృతి

**- జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన.. జువెలరీ షాప్ ఎదుట తల్లిదండ్రుల ఆందోళన**

**నర్సాపూర్, అక్టోబర్ 11 (సందేశం టైమ్స్):**



హైదరాబాద్‌లోని మేడ్చల్ జిల్లా పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. బంగారం మెరుగుపెట్టేందుకు ఉపయోగించే కెమికల్‌ను నోట్లో పెట్టుకున్న రెండేళ్ల చిన్నారి మిషా మృతి చెందింది. ఈ ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. చింతల్‌లోని విష్ణు జువెలరీ షాపులో బంగారం మెరుగుపెట్టేందుకు ఉపయోగించే కెమికల్‌ను చిన్నారి మిషా నోట్లో పెట్టుకున్నట్లు సమాచారం. దీంతో చిన్నారి అస్వస్థతకు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లింది. వెంటనే స్పందించిన తల్లిదండ్రులు పాపను ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందినట్లు తెలిసింది. అప్పటివరకు తమ కళ్లముందే ఆడుకుంటూ ఉన్న చిన్నారి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు జువెలరీ షాప్ ఎదుట ఆందోళనకు దిగారు. చిన్నారి మృతికి గల పూర్తి కారణాలు, ఘటనకు సంబంధించిన ఇతర వివరాలు తెలియాల్సి ఉంది.

# ఫ్లడ్‌లైట్ల ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ..

**-ఇందిరాగాంధీ స్టేడియంలో మళ్లీ దసరా ఉత్సవాలు**

**-ఈ ఏడాది ఘనంగా రావణ దహనం, ఆకర్షణీయమైన లేజర్ షో**

**అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి):** కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఈ ఏడాది నుంచి దసరా ఉత్సవాలను మళ్లీ ఘనంగా నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ వెల్లడించారు. షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రావణ దహనం, ఆకర్షణీయమైన లేజర్ షోతో పాటు దసరా వేడుకలను వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.శనివారం ఇందిరాగాంధీ స్టేడియంలో కోటి రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఫ్లడ్‌లైట్ల నిర్మాణ పనులకు షబ్బీర్ అలీ శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ దసరా ఉత్సవాల పునఃప్రారంభంపై వివరాలు వెల్లడించారు.కరోనా మహమ్మారి కారణంగా వేడుకలకు విరామం ఏర్పడిందని, ఇతర కారణాలతో గతంలోనూ కొన్ని సంవత్సరాలు ఉత్సవాలు నిర్వహించలేకపోయామని వివరించారు.ఈ ఏడాది నుంచి మళ్లీ ఉత్సవాలను ప్రారంభించి ప్రజలకు పండుగ సందడిని అందించనున్నట్లు చెప్పారు. ప్రత్యేక ఆకర్షణగా లేజర్ షో, రావణ దహనం కార్యక్రమాలను నిర్వహిస్తామని వెల్లడించారు.

**త్వరలో ఉత్సవ కమిటీ ఏర్పాటు**

దసరా వేడుకలను సమన్వయంతో నిర్వహించేందుకు త్వరలో ప్రత్యేక ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు షబ్బీర్ అలీ తెలిపారు. ఇందిరాగాంధీ స్టేడియంలో ఫ్లడ్‌లైట్ల ఏర్పాటు పూర్తయితే క్రీడాకారులకు, క్రీడా కార్యక్రమాలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. స్టేడియం అభివృద్ధితోపాటు దసరా ఉత్సవాల పునఃప్రారంభం ద్వారా పట్టణ ప్రజలకు మరింత ఉత్సాహభరితమైన వేడుకలను అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

**షబ్బీర్ ఫౌండేషన్‌కు వారసుడిని పరిచయం చేసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

కామారెడ్డి జిల్లా రాజీవ్ గాంధీ స్టేడియంలో అభివృద్ధి పనులు చేపట్టిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రభుత్వ సలహాదారు, మహమ్మద్ అలీ షబ్బీర్ తన మనుమడిని షబ్బీర్ ఫౌండేషన్ కార్యక్రమంలో పరిచయం చేశారు. కామారెడ్డిలో నిర్వహించిన హైమాస్ట్ లైటింగ్ ప్రాజెక్టు కార్యక్రమంలో తన మనుమడిని వేదికపై పరిచయం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.షబ్బీర్ అలీ ఫౌండేషన్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా చేపట్టిన




హైమాస్ట్ లైటింగ్ ప్రాజెక్టు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, కౌన్సిలర్లు అన్వార్, షేరు, సత్యం, సిద్దిక్, అంజాద్, యూనుస్, చిట్టిబాబు, గంగాధర్, లోలం శ్రీనివాస్, లక్ష్మణ్, మన్సూర్, గేరిగంటి స్వప్న, పిట్ల వేణు, ఏజాజ్, గూడెం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సందీప్, రాజగౌడ్, భూమని బాలరాజు, అనుమాల రాము కుమార్, ఇంద్రకరణ్ రెడ్డి, అశోక్ రెడ్డి, పండ్ల రాజు, కన్నయ్య, నరేందర్ రెడ్డి, గౌనె శ్రీనివాస్, ముబషీర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాంసాన్‌పల్లి శివాలయంలో గల్లాపెట్టె పగులగొట్టి నగదు చోరీ.. గ్రామంలో మళ్లీ దొంగల కలకలం



**అందోల్, అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి -- మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె పోచయ్య):** సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం రాంసాన్‌పల్లి గ్రామంలో మరోసారి దొంగతనం జరగడంతో గ్రామస్థులు ఆందోళనకు గురవుతున్నారు. గ్రామంలోని శివ కోటి సుబ్బారెడ్డి శివాలయంలో శుక్రవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో గుర్తుతెలియని దుండగులు గల్లాపెట్టెను పగులగొట్టి అందులోని నగదును అపహరించారు. గ్రామానికి చెందిన లింగాయపల్లి చెన్నయ్య ప్రతిరోజూ రాత్రి 10 గంటల సమయంలో ఆలయం వద్ద నిద్రించేందుకు వెళ్తుంటారు. ఎప్పటిలాగే శుక్రవారం రాత్రి ఆలయానికి వెళ్లిన ఆయన గల్లాపెట్టె పగులగొట్టి ఉండటాన్ని గమనించి వెంటనే గ్రామ సర్పంచ్ పండుగ హనుమంతుకు సమాచారం అందించారు. దీంతో సర్పంచ్ ఆలయం వద్దకు చేరుకుని ఘటనాస్థలాన్ని పరిశీలించారు. గతంలోనూ గ్రామంలో దొంగతనాలు చోటుచేసుకున్న నేపథ్యంలో తాజాగా శివాలయంలో చోరీ జరగడం స్థానికుల్లో మరింత ఆందోళన కలిగిస్తోంది. ఆలయంలో చోరీకి పాల్పడిన దుండగులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. పోలీసులు ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి నిందితులను గుర్తించడంతో పాటు గ్రామంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాత్రి వేళల్లో నిఘా పెంచి తగిన భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చైర్‌పర్సన్‌కు బదులుగా భర్త మాట్లాడటమేంటి..?

**- కౌన్సిలర్ కాకుండానే "నా తోటి కౌన్సిలర్లు" అంటూ సంబోధన!**

**- షబ్బీర్ అలీ మీడియా సమావేశంలో ఆసక్తికర పరిణామం**

**అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో అభివృద్ధి పనులపై ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌ను మాట్లాడాలని కోరిన సందర్భంలో, ఆమెకు బదులుగా ఆమె భర్త మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది.ప్రజాప్రతినిధిగా చైర్‌పర్సన్ స్వయంగా మాట్లాడాల్సిన చోట ఆమె భర్త మాట్లాడటంపై పలువురు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఇదే సమావేశంలో చైర్‌పర్సన్ భర్త మాట్లాడుతూ "నా తోటి కౌన్సిలర్లు" అని సంబోధించడం మరో అంశంగా చర్చకు దారితీసింది. ఆయన స్వయంగా కౌన్సిలర్ కాకపోయినప్పటికీ, కౌన్సిలర్లను తన తోటి ప్రజాప్రతినిధులుగా సంబోధించడం వెనుక ఉద్దేశమేమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.




ఎన్నికల్లో ప్రజల ఓట్లతో గెలిచిన కౌన్సిలర్లకే ప్రజాప్రతినిధులుగా ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. చైర్‌పర్సన్ భర్తకు కౌన్సిలర్ హోదా లేనప్పుడు, కౌన్సిలర్ల తరఫున మాట్లాడే అధికారం ఆయనకు ఉందా? చైర్‌పర్సన్‌కు బదులుగా ఆమె భర్త మాట్లాడాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అనే అంశాలు చర్చనీయాంశంగా మారాయి.ప్రజాప్రతినిధుల హోదా, బాధ్యతలు, సమావేశాల్లో మాట్లాడే విధానంపై ఈ ఘటన పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికైన ప్రతినిధులే తమ హోదాకు అనుగుణంగా బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రజల తరఫున తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామంపై సంబంధిత ప్రజాప్రతినిధులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
11-10-2026

# దుర్గామాత ప్రతిష్ఠాపన నిర్వాహకులతో ముందస్తు సమావేశం..




**అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో శనివారం దుర్గామాత ప్రతిష్ఠాపన చేయనున్న నిర్వాహకులతో ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.

# దుప్య తండాలో 23 టేకు దుంగలు స్వాధీనం..



**అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి):** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల పరిధిలోని దుప్య తండా గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 23 టేకు దుంగలను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.రాత్రి సమయంలో అటవీ శాఖ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, గ్రామానికి చెందిన మాలావత్ తిరుపతి నివాసంలో టేకు కలప నిల్వ ఉంచినట్లు సమాచారం అందింది. దీంతో అక్టోబర్ 10న అధికారులు సదరు నివాసంలో తనిఖీలు నిర్వహించి, అక్కడ నిల్వ ఉంచిన 23 టేకు దుంగలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.అనంతరం స్వాధీనం చేసుకున్న కలపను తదుపరి చర్యల నిమిత్తం సిరికొండ అటవీ రేంజ్ కార్యాలయానికి తరలించారు. ఈ ఘటనపై అటవీ శాఖ అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.

# ధర్పల్లి సీఐ రామన్‌కు కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు..




**అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి):** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సీఐ రామన్‌ను సిరికొండ మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రొండ్ల గోవర్ధన్ రెడ్డి, కుర్దుల్‌పేట్ గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రభాకర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు సీఐ రామన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని నాయకులు పేర్కొన్నారు.

# జగ్గారం లో సీతారామ ప్రాజెక్ట్ కాలువ నిర్వాసితుల సమావేశంలో కారం శ్రీరాములు.

**అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి):** దమ్మపేట మండలంలో జగ్గారం నిర్వాసితుల రైతులు సమావేశం జరిగింది ఈ సమావేశంలో నిర్వాసితుల నాయకులు కారం శ్రీరాములు. మాట్లాడుతూ మా గిరిజన నిర్వాసితులను ప్రాజెక్ట్ అధికారులు నోటీసులు ఇవ్వకుండా సంతకాలు సేకరిస్తున్నారు పనులు చేసుకుంటామని గ్రామంలోకి వచ్చి నిర్వాసితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. నిర్వాసితులకి ఈ మధ్యకాలంలోనే డబ్బులు వారి ఖాతాలో జమ చేసినారు మరియు మిగతా నిర్వాసితులకు ఇవ్వవలసిన నష్ట పరిహారం అలాగే ఉంది. అయినా పనులు చేసుకుంటామని గ్రామంలోకి వచ్చి నిర్వాసితులను సంతకాలు చేయమని చేయక పోయినా మేం పనులు చేసుకుంటామని పనులకు మీరు (నిర్వాసితులు)అడ్డం వస్తే పోలీస్ తో అడ్డుకుంటామని హెచ్చరించినట్లు నిర్వాసితులు చెప్తున్నారు ఇదే గనక జరిగితే నిర్వాసితుల తరపున గిరిజనులుగా మేము అడ్డుకోవడానికి సిద్ధం గా ఉన్నామని కూడా వారికి తెలియపరుస్తున్నాం. సీతారామ ప్రాజెక్ట్ కాలువ పునర్ సర్వే నిర్వహించాలని సరిహద్దులు గుర్తించాలని లేని



యెడల పనులు చేయవద్దని నిర్వాసితుల సంఘ నాయకుడు కారం శ్రీరాములు అధికారులని కోరినారు. అలాగే సీతారామ ప్రాజెక్ట్ కాలువలో వేరే భూమి సర్వే నెంబర్లు కూడా పెట్టి నష్టపరిహారం ఇచ్చినట్లుగా తెలియపరిచినారు అలాగే మిగులు వారి భూములు బోర్లు వేసుకోవడానికి కరెంటు లైన్ వేసుకోవడానికి ఆ వచ్చిన పంటని సొంతం చేసుకోవడానికి కొంత వెసులుబాటు కావాలని వచ్చిన అధికారులని కోరినారు.నిర్వాసితులను ఉద్దేశించి శ్రీరాములు మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిర్వాసితుల కుటుంబాలకి ఇవ్వకుండానే అలాగే రిజిస్ట్రేషన్ వ్యాల్యూలు తెలుసుకొని ఆ ప్రకారంగా ఎకరాకు 40 లక్షలు ఇవ్వవలసిన నష్టపరిహారం కంటే తక్కువ ఎనిమిది లక్షలు ఇచ్చి ఈ ప్రభుత్వం ప్రజా పాలకులు చేతులు దులుపుకున్నారు. ఒక విధంగా ఆదివాసులని మువ్మాటికి మోసం చేసినట్లే అని కొనియాడారు. ఇప్పటికైనా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నష్ట పోయిన నిర్వాసితులకి ఇవ్వాలని ఈ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. వెంటనే రీ సర్వే నిర్వహించవలసిందిగా అదేవిధంగా ఆరు సంవత్సరాలు డబ్బులు ఆపి ఈ సంవత్సరం అవి ఎనిమిది లక్షలు ఇస్తున్నారు ఇచ్చిన డబ్బులకి వడ్డీ కూడా నిర్వాసితుల తరఫున ప్రశ్నించినారు. న్యాయమైన సమస్యని ప్రభుత్వంలో పనిచేస్తున్న స్థానిక ఎమ్మెల్యేకి స్థానిక మంత్రికి ప్రజా నిధులకు తెలియపరిచిన వారు కూడా ఈ సమస్యని వారి దృష్టిలో చిన్న సమస్యగా భావించి మాకు న్యాయం చేయలేదని కూడా ఈ సందర్భంగా వ్యక్తపరిచినారు.పనిచేస్తున్న పాలకులు ఆదివాసి ఎమ్మెల్యే అయి కూడా ఆదివాసుల సమస్యని పక్కన పెట్టటం చాలా బాధాకరమైన విషయం అని కూడా కొనియాడారు. ఈ సమావేశంలో నిర్వాసితులు కల్లూరి రాజేష్. కురసం చిన్నరాజు వంక ముత్యాలరావు. కాక సీత. జెడి బంగారు.వాగ్గెల బాలకృష్ణ. కొమరం రాము. సున్నం వెంకటేశ్వర్లు. మడకం నరసింహారావు కారం నాగరాజు తదితరులు ఉన్నారు

# ట్రాన్స్‌ఫార్మర్ చోరీ ముఠాలో మరో నిందితుడి అరెస్ట్..

**-54 కేసుల్లో ప్రమేయం.. 73 ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ గుర్తింపు**

**అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి):** కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ కాయిల్స్ చోరీలకు పాల్పడుతున్న అంతర్‌జిల్లా ముఠాలో పరారీలో ఉన్న మరో నిందితుడిని భిక్నూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. తక్ షంషేర్ సింగ్‌ను అక్టోబర్ 10న మరో చోరీకి రెక్కీ నిర్వహిస్తున్న సమయంలో పట్టుకున్నట్లు కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్ వెల్లడించారు.54 చోరీ కేసుల్లో ప్రమేయం భిక్నూర్ పోలీస్ స్టేషన్‌లో గతంలో నమోదైన కేసులో ముగ్గురు నిందితులు బల్జీత్ సింగ్ చతుర్ సింగ్ తక్, రూప్ సింగ్ చతుర్ సింగ్ తక్, లఖన్ చతుర్ సింగ్ తక్‌లను పోలీసులు అరెస్ట్ చేసి సెప్టెంబర్ 11న రిమాండ్‌కు తరలించారు. అదే కేసులో మరో నిందితుడైన తక్ షంషేర్ సింగ్ అప్పటి నుంచి పరారీలో ఉండగా, తాజాగా పోలీసులకు చిక్కాడు.విచారణలో నిందితుడు తక్ షంషేర్ సింగ్, సత్నామ్ సింగ్‌తో కలిసి పలు ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలకు పాల్పడినట్లు వెల్లడైందని పోలీసులు తెలిపారు. కామారెడ్డి జిల్లాలోని భిక్నూర్, రాజంపేట, జుక్కల్, పెద్దకొడపగల్, బిచ్కుంద, మద్నూర్, పిట్లం పోలీస్ స్టేషన్ల పరిధితో పాటు మెదక్ జిల్లాలోని చేగుంట, నర్సింగి, నిజాంపేట, శంకరంపేట, శివంపేట, తూప్రాన్, వెల్దుర్తి, రామాయంపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులపై దర్యాప్తు కొనసాగుతోంది.నిందితుడి విచారణలో మొత్తం 54 ట్రాన్స్‌ఫార్మర్ చోరీ కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు వెల్లడైందని, ఆయా ప్రాంతాల్లో 73 ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురైనట్లు గుర్తించామని పోలీసులు పేర్కొన్నారు.చోరీ పరికరాలు, ద్విచక్ర వాహనం స్వాధీనం నిందితుడి నుంచి రెండు ఆక్సర్ బ్లేడ్లు, రెండు కటింగ్ ప్లయర్లు, రెండు పానలు, ఒక కట్టర్, సైకిల్ ట్యూబుతో పాటు నంబర్ ప్లేట్ లేని ప్యాషన్ ప్రో ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ ఎస్. మధుసూదన్ పర్యవేక్షణలో భిక్నూర్



సీఐ జె. నరేష్, ఎస్‌హెచ్ఓ ఎస్. అనిల్ ఆధ్వర్యంలో పోలీస్ క్రైమ్ పార్టీ సిబ్బంది ఏఎస్ఐ వెంకట్రావు, కానిస్టేబుళ్లు బాలకృష్ణ, శ్రీకాంత్, కిషన్ గౌడ్, శేఖర్ ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.ట్రాన్స్‌ఫార్మర్ చోరీలు, విద్యుత్ పరికరాల చోరీలు లేదా అనుమానాస్పద కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు ప్రజలను కోరారు.

# బతుకమ్మ పాటల పుస్తక ఆవిష్కరణ

**అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి):** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే అతి పెద్దపండుగ బతుకమ్మ పండుగ అని శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం,ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు,కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ పై రాష్ట్ర ఆర్య మహా సభ నాయకులు తప్పి గాంధీ,సూర్యాపేట పట్టణ అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కలకోట లక్ష్మయ్య లతో కలిసి నూతనము గా తయారు చేయించిన బతుకమ్మ పాటల పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ గత 9 సంవత్సరముల క్రితం వనపర్తికి చెందిన పూరి సురేష్ శెట్టి స్థాపించిన శ్రీ వాసవి సేవాసమితి అనే స్వచ్ఛంద సంస్థ సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనముగా ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక ,సామాజిక కార్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా బతుకమ్మ పండుగను పురస్కరించుకొని భక్తుల సహకారంతో గత 4 ఏండ్లుగా ప్రతి ఏడాది 1000 పుస్తకాలు ముద్రించి ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.శ్రీ వాసవి సేవాసమితి



ద్వారా ముస్ముందు ఎన్నో సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిరంతరం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమాజ సేవ లో పాల్గొనే ఆసక్తి గల ఉత్సాహవంతులు సభ్యులుగా చేరవచ్చు అని తెలిపారు. బతుకమ్మ పుస్తకాలు కావలసిన వారు శ్రీ వాసవి సేవాసమితి సభ్యులను సంప్రదించాలన్నారు. ఈ పుస్తక రూప కల్పనకు సహరించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి దేవరశెట్టి సత్య నారాయణ,కలకోట నర్సయ్య, కర్నాటి కృష్ణ సోమ వెంకటేశ్వర్లు,సోమ సుమన్, బచ్చు శ్రీనివాస్ , చల్ల సత్యనారాయణ, నూనె యుగంధర్ ,సోమ శ్రీశైలం,దేవరశెట్టి ఉమారాణి,కలకోట అనిత, లకుమారపు పద్మ, వీరవెల్లి ఉమ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో అధిక వడ్డీ వ్యాపారుల వేధింపులు..

-భూములు, బంగారం, పట్టా పాస్‌బుక్‌లు తనఖా
-అధిక వడ్డీలతో బాధితులకు ఇబ్బందులు

అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి): కామారెడ్డి జిల్లాలో అధిక వడ్డీ వ్యాపారుల ఆగడాలతో పలువురు బాధితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అత్యవసర ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న కొందరు వడ్డీ వ్యాపారులు భూముల పత్రాలు, బంగారం, పట్టా పాస్‌బుక్‌లను తనఖాగా తీసుకొని అధిక వడ్డీలు వసూలు చేస్తున్నట్లు బాధితులు వాపోతున్నారు.లైసెన్సులు లేకుండానే వడ్డీ వ్యాపారమా?ప్రభుత్వ నిబంధనల ప్రకారం



అవసరమైన లైసెన్సులు లేకుండానే కొందరు వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అప్పు తీసుకున్న వారు వడ్డీ చెల్లించలేని పరిస్థితుల్లో మరింత ఆర్థిక భారానికి గురవుతున్నారని, అప్పుల ఊబి నుంచి బయటపడలేక సతమతమవుతున్నారని తెలుస్తోంది.బయటకు చెప్పుకోలేక బాధితుల అవస్థలు అధిక వడ్డీల వసూళ్లు, తనఖా పెట్టిన పత్రాల విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులపై బాధితులు బహిరంగంగా ఫిర్యాదు చేసేందుకు వెనుకాడుతున్నట్లు సమాచారం. తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక కొందరు మౌనంగా బాధలు భరిస్తున్నారనే చర్చ జరుగుతోంది.జిల్లా అధికారులు స్పందించి, వడ్డీ వ్యాపారాల నిర్వహణపై సమగ్ర విచారణ చేపట్టాలని, లైసెన్సులు లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిని గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అధిక వడ్డీల పేరుతో ప్రజలు ఆర్థికంగా నష్టపోకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షణ పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

7..................

# ఓరుగల్లు భద్రకాళి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఎంపీ రవిచంద్ర కు ఆహ్వానం

అమ్మవారి 'పూలంగిసేవ' నిర్వహణ మా అదృష్టం ఎంపీ రవిచంద్ర

అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి): ఓరుగల్లు శ్రీ భద్రకాళిదేవి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం నుండి ప్రారంభం కానున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర -విజయలక్ష్మి దంపతులను వారి కుమారుడు కోడలు వద్దిరాజు సాయి నిఖిల్ చంద్ర- అనిలా దంపతులను,మరియు సోదరులు వద్దిరాజు కిషన్-శశిరేఖ, వద్దిరాజు దేవేందర్- ఇందిరా,వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమామహేశ్వరి దంపతులను దేవి నవరాత్రి ఉత్సవాలకు కుటుంబ సమేతంగా విచ్చేయవలసిందిగా కోరుతూ శనివారం వారి నివాసంలో శాలువాతో సత్కరించి అమ్మవారి ఆహ్వాన పత్రికతో పాటు తీర్థ ప్రసాదాలను అందించిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత. భద్రకాళి దేవాలయం ప్రధాన అర్చకులు శేషు అయ్యగారు, ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ ఈ నవరాత్రులు అమ్మవారికి మరియు అమ్మవారి శేష వాహనములకు ఉదయం సాయంత్రం 'పూలంగిసేవ' చేసుకునే భాగ్యం మా కుటుంబానికి కలగడం అమ్మవారు మాకిచ్చిన అదృష్టంగా భావిస్తున్నాము, ప్రతిరోజు ఉదయం సాయంత్రం వివిధ రూపల్లో కొలువుతీరే అమ్మవారిని,శేష వాహనములను వివిధ రకాల పుష్పములచే గజమాలలతో సర్వాంగ సుందరముగా అలంకరించేసి అంగరంగ వైభవంగా నిర్వహిస్తాము కావున భక్తులందరూ ప్రతిరోజు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి కృపకు పాత్రులై తీర్థప్రసాదములు స్వీకరించగలరని కోరినారు.ఈ కార్యక్రమంలో అర్చకులు అరవింద్ శర్మ, భరద్వాజ్ శర్మ, ఆలయ సిబ్బంది సూపరింటెండెంట్ కూచన హరినాథ్, నాగులు తదితరులు పాల్గొన్నారు..





హనుమద్గిరి పద్మాక్షి దేవి నవరాత్రి ఉత్సవాలకు ఎంపీ రవిచంద్రకు ఆహ్వానం

హనుమద్గిరి పద్మాక్షిని ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయం అందిస్తున్న బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నివాసానికి విచ్చేసిన ఆలయ అర్చకులు నాగిళ్ల షణ్ముఖ శర్మ అయ్యగారు అమ్మవారి నవరాత్రి ఉత్సవాలకు కుటుంబ సమేతంగా రావాల్సిందిగా కోరుతూ అమ్మవారి ఆహ్వాన పత్రికతో పాటు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది..

# 74 రోజుల నిరీక్షణ.. 74 పేజీల ఆధారాలు.. రాష్ట్రస్థాయి ప్రత్యేక అధికారిని నియమించి విచారణ జరపాలని ఆర్ టి ఐ ద్వారా విజ్ఞప్తి!

- కాట కుమారస్వామి, విమల...

అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి): వరంగల్ జిల్లా సమాచార హక్కు చట్టం--2005 కింద సమర్పించిన దరఖాస్తులు, ప్రభుత్వ శాఖల నుంచి అందిన మెమోలు, పెండింగ్‌లో ఉన్న అంశాలపై సమగ్ర పరిశీలన జరిపించాలని కోరుతూ.. చెన్నారావుపేట మండలం జల్లె గ్రామానికి చెందిన, కాటా కుమారస్వామి, కాటా విమల సంబంధిత అధికారులకు దరఖాస్తులు సమర్పించారు.2026 జులై 27 నుంచి అక్టోబర్ 9 వరకు జరిగిన పరిణామాలను ప్రస్తావిస్తూ, సంబంధిత ఆధారాలతో కూడిన 74 పేజీల వివరాలను సమర్పించి, ఈ వ్యవహారాన్ని సమగ్రంగా పరిశీలించేందుకు రాష్ట్రస్థాయిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని సమాచార హక్కు దరఖాస్తు ద్వారా ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. డిఆర్ డివో--శ్రీనిధి, మహిళా స్వయం సహాయక సంఘాల అంశాలు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ), సెర్ప్, శ్రీనిధి రుణాలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన వ్యవహారాలపై సమగ్ర సమాచారం అందించాలని కోరారు. మహిళా సంఘాలకు రుణాల మంజూరు, నిధుల వినియోగం, సంఘాలకు అందించిన పనిముట్లు, జీవనోపాధి పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలను అధికారిక రికార్డుల ఆధారంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.కుమారస్వామి, విమల దరఖాస్తులపై సమగ్ర పరిశీలన,కాటా కుమారస్వామి 28-07-2026న సమర్పించిన ఆర్టిఐ దరఖాస్తుకు సంబంధించి







పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి మెమో నంబర్ పిఆర్ మరియు ఆర్డీ-ఆర్డీ.2/180/2026, తేదీ 11-08-2026 జారీ అయింది. కుమారస్వామి, కాటా విమల సమర్పించిన మొత్తం 18 ఆర్టిఐ దరఖాస్తులను విడివిడిగా కాకుండా, వాటి మధ్య ఉన్న సంబంధం, సంబంధిత శాఖలు, ఇప్పటికే జారీ అయిన మెమోలు, అందిన సమాధానాలు, పెండింగ్‌లో ఉన్న అంశాలను సమగ్రంగా పరిశీలించే అవకాశం ఉండా అనే విషయాన్ని కూడా దరఖాస్తుల్లో ప్రస్తావించారు. రాష్ట్రస్థాయి ప్రత్యేక అధికారిని నియమించాలని విజ్ఞప్తి. వివిధ శాఖల పరిధిలో ఉన్న దరఖాస్తులు, మెమోలు, సమాచార బదిలీలు, పెండింగ్ అంశాలన్నింటినీ సమన్వయంతో పరిశీలించేందుకు రాష్ట్రస్థాయిలో ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించాలని కోరారు.ఆ అధికారి సంబంధిత రికార్డులను పరిశీలించి, దరఖాస్తులపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, ఆలస్యానికి గల కారణాలు, ఇంకా అందించాల్సిన సమాచారం, తదుపరి చర్యలపై స్పష్టమైన నివేదిక రూపొందించేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.న్యాయం కోసం అవసరమైతే హైకోర్టును ఆశ్రయిస్తాం.సమాచార హక్కు దరఖాస్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకొని, రాష్ట్రస్థాయి ప్రత్యేక అధికారిని నియమించి సమగ్ర పరిశీలన జరపాలన్న తమ విజ్ఞప్తికి తగిన స్పందన లభించని పక్షంలో, ప్రజాప్రయోజనాలు మరియు చట్టబద్ధ హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే గౌరవ తెలంగాణ హైకోర్టును కూడా ఆశ్రయించడానికి సిద్ధంగా ఉన్నామని కాటా కుమారస్వామి స్పష్టం చేశారు. ఈ విషయంలో చట్టపరమైన మార్గంలోనే ముందుకు సాగుతామని తెలిపారు.ప్రజాప్రయోజనాలే ప్రధాన లక్ష్యం ప్రభుత్వ పథకాలు, మహిళా స్వయం సహాయక సంఘాల ప్రయోజనాలు, ప్రజాధనం వినియోగం, సమాచార హక్కు చట్టం అమలుపై ప్రజలకు స్పష్టత రావడమే తమ ప్రధాన లక్ష్యమని కాటా కుమారస్వామి తెలిపారు.ఎవరిపైనా ముందస్తుగా ఆరోపణలు చేయడం తమ ఉద్దేశం కాదని, రాష్ట్రస్థాయి ప్రత్యేక అధికారి ద్వారా రికార్డుల ఆధారంగా నిష్పక్షపాతంగా పరిశీలన జరిపి వాస్తవాలను వెల్లడించాలని, ఏవైనా తప్పులు లేదా నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితేనే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తెలంగాణ బతుకమ్మ పండుగ

- ఈ పండుగకు అధికారిక గుర్తింపునిచ్చిన ఘనత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావుదే
- బతుకమ్మ, దేవీ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి
- ప్రజలందరికీ బతుకమ్మ, శరన్నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేస్తూ

అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి): మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడ పడుచులందరికీ సూర్యాపేట జిల్లా మరియు సూర్యాపేట పట్టణ ప్రజలకు సూర్యాపేట మున్సిపాలిటీ తాజా మాజీ చైర్ పర్సన్‌బి శ్రీమతి పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.శనివారం పితృ అమావాస్యతో



ప్రారంభమయ్యే బతుకమ్మ ఉత్సవాలతో పాటు ఆదివారం నుంచి ప్రారంభమయ్యే దేవి శరన్నవరాత్రోత్సవాలు ఐక్యతతో, ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎక్కడా లేనివిధంగా ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ తెలంగాణ ఉద్యమంతో ఖండాంతరాలకు విస్తరించిందని తెలిపారు. పోరాడి సాధించిన తెలంగాణలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపునిచ్చి అధికారికంగా నిర్వహించేలా చేసిన ఘనత ఆనాటి మన ముఖ్యమంత్రి కేసీఆర్, మన ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు, గుంటకండ్ల జగదీశ్ రెడ్డి వల్లనే దక్కుతుందన్నారు. ఆనాటి నుంచే బతుకమ్మ పర్వదినాన్ని అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. ఎంగిలి పువ్వు తో ప్రారంభమయ్యే బతుకమ్మ, దేవీ నవరాత్రుల పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ బతుకమ్మ దేవీ శరన్నవరాత్రోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం

- డిసిసి ట్రెజరర్ కక్కిరేణి శ్రీనివాస్,



అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి): తన తల్లి, చెల్లి,బావ,భార్య,బిడ్డతో కలిసి తన ఇంటిలో బతుకమ్మ పేర్చే కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ట్రెజరర్ కక్కిరేణి శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం,ఈరోజున తెలంగాణలోని యువతులు, మహిళలు కాలనీలలో, కూడళ్లలో, చెరువుల దగ్గర అందరూ కూడి ఆటపాటలతో బతుకమ్మ ఆడి తర్వాత చెరువులో నిమజ్జనం చేస్తారు. సూర్యాపేట జిల్లా ప్రజలకు,ఆడపడుచులకు ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

# మహాలయ అమావాస్య సందర్భంగా అల్పాహారం పంపిణి

అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి):



అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగు ముత్యంరాజు గురుస్వామి ఆధ్వర్యంలో మహాలయ అమావాస్య పురస్కరించుకొని పట్టణం లో అల్పాహారం పంపిణీ చేశారు. పట్టణంలోని వివిధ చౌరస్తా లలో ఉంటున్న అనాథలకు, వ్యాపార నిమిత్తం పట్టణానికి వచ్చిన వారికి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమహాలయ పక్షంలో పితృదేవత పూజ ఎంతో విశిష్టమైనదని గతించిన పితృదేవతలను తలుచుకొని వారి పేరున దానధర్మాలు అన్నదానాలు నిర్వహిస్తే పితృదేవతల అనుగ్రహంతో అందరికి మంచి జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రంగు సాయి ప్రీతి, మణిదీప్తి ఉన్నారు.

## ఆర్మూర్ చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు చెన్న రవి కుమార్ కు శాలువాతో ఘనంగా సన్మానం



**అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి):** ఆర్మూర్ చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు చెన్న రవికుమార్ ని మరియు డైరెక్టర్ గురుడు రాశీచందర్ ని డొంకేశ్వర్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుద్దేటి హరిదాస్ వారి సహచర పద్మశాలి ప్రతినిధులు అందరూ కలిసి చెన్న రవికుమార్ ని సాల్వాలతో, ఫ్లవర్ బొకేలతో మరియు స్వీట్ తినిపించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డొంకేశ్వర్ పద్మశాలి ప్రతినిధులు విన్నపాలు తెలియజేశారు. అందులో భాగంగా వారు గతంలో మగ్గం నేసే వారని, కార్మికులగా పనిచేసేవారని తెలియజేసి ఈ సహకార సంఘంలో సభ్యత్వం కావాలని మరియు గవర్నమెంట్ ప్రవేశపెట్టి ట్రైనింగ్ తరగతులకు హాజరవుతానని తెలిపారు. డొంకేశ్వర్ పద్మశాలి ప్రతినిధులు సహకార సంఘంలో జరుగుతున్న ఉత్పత్తిని, మగ్గాలను, రాట్నాలను, సేల్స్ షాపును పరిశీలించి చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు. సహకార సంఘం అధ్యక్షులు చెన్న రవికుమార్ మాట్లాడుతూ ఏడి తో మాట్లాడి నూతన సభ్యత్వాన్ని తీసుకునే విధంగా తన వంతుగా ప్రయత్నిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుద్దేటి హరిదాస్,గుద్దేటి నరసయ్య, సాదుల లక్ష్మీనారాయణ, సాదుల శ్రీహరి,భూస రాజేశ్వర్, ఎనుగందుల వెంకటేశ్వర్, చింత నాందేవ్, చింత మారుతి, ఎనుగందుల లక్ష్మీ నరసయ్య,డిజైనర్ మాటేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు చెన్న రవికుమార్ కు డి సి సి బి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి శాలువాతో సన్మానం

**- ఆర్మూర్ చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు చెన్న రవి కుమార్ కి సన్మానం**

**అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి):** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి ని వేల్పూర్ లో గల పిఏసిఎస్ భవనంలో ఆర్మూర్ చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు చెన్నా రవికుమార్ కలిసి సన్మానించి సంఘం యొక్క పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ వినతి పత్రంలో సంఘం యొక్క పలు సమస్యలు తెలియజేస్తూ అందులో భాగంగా ఆర్మూర్ లో గల డీసీసీబీ బ్యాంకులో గల క్యాష్ క్రెడిట్ లోన్ ప్రస్తుతము 35 లక్షల వరకు ఉన్నది పైన తెలిపిన లోన్ రుణమాఫీ చేయిస్తూ తిరిగి క్యాష్ క్రెడిట్ లోన్ పునరుద్ధించాలని తెలిపారు. కుంట రమేష్ రెడ్డి మాట్లాడుతూ డిసిసిబి హెడ్ ఆఫీస్ సీఈవో నాగభూషణం తో మాట్లాడి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మరియు త్వరలో ఆర్మూర్ చేనేత సహకార సంఘానికి వచ్చి ఉత్పత్తులను పరిశీలించి కార్మిక సమస్యలను తెలుసుకొని చేనేత ను ఆదరిస్తామని తెలియజేశారు.

## ఆటో దొంగను అరెస్ట్ చేసిన సదాశివపేట పోలీసులు.. ఆటో స్వాధీనం




**సదాశివపేట, అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద పార్క్ చేసిన ఆటోను దొంగిలించిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి, ఆటోను స్వాధీనం చేసుకున్నారు. సెప్టెంబర్ 29, 2026న తెల్లవారుజామున బస్టాండ్ బయట పార్క్ చేసిన ఆటోను గుర్తుతెలియని వ్యక్తి దొంగిలించగా, బాధితుడి ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ డి. వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు శాస్త్రీయ పద్ధతుల్లో విచారణ జరిపి నిందితుడు చౌహాన్ గోవింద్‌ను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు మద్యానికి బానిసై, చెడు వ్యసనాలకు అలవాటుపడి, తన సంపాదన సరిపోక సదాశివపేటతో పాటు హైదరాబాద్, వరంగల్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధుల్లో దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైందని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. గతంలోనూ పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినట్లు విచారణలో తెలిసిందన్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి న్యాయపరమైన రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన క్రైమ్ టీమ్ హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, కానిస్టేబుళ్లు వెంకటేశం, అమానుల్లా, నహీద్ పాషా, వీరేశంలను ఇన్‌స్పెక్టర్ డి. వెంకటేష్ అభినందించారు.

# వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై బీజేపీ దృష్టి

**- అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలి: ఎమ్మెల్సీ డాక్టర్ సి. అంజిరెడ్డి**

మేడారం, అక్టోబర్ 10: వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని బీజేపీ నాయకులు నిర్ణయించారు. ఈ మేరకు ములుగు జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్సీ డాక్టర్ సి. అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సి. అంజిరెడ్డి మాట్లాడుతూ, వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు కార్యక్రమానికి ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. అర్హులైన పట్టభద్రులందరికీ ఓటరు నమోదుపై అవగాహన కల్పించి, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో చొరవ తీసుకోవాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ, పట్టభద్రులను కలిసి ఓటరు నమోదు ప్రాముఖ్యతను వివరించాలని పిలుపునిచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేస్తూ అర్హులైన పట్టభద్రులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. పట్టభద్రుల ఓటు హక్కు ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఎన్నికల సంఘం నిర్దేశించిన విధానంలో ఓటరుగా నమోదు చేసుకొని తన ఓటు హక్కును వినియోగించుకోవాలని సమావేశంలో పేర్కొన్నారు. వరంగల్--ఖమ్మం--నల్గొండ



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా నమోదు కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూఖ్య జవహర్ లాల్, మీజ జిల్లా కన్వీనర్ ఒ జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్, కో కన్వీనర్ లు జినుకల క్రిష్ణాకర్ రావు, గుగులోతు స్వరూప, , జిల్లా ఉపాధ్యక్షులు భర్తపురం నరేష్, మేడిశెట్టి ఓంప్రమా, ఏనుగ రవిందర్ రెడ్డి, అల్లె శోభన్, ును మోర్చా అధ్యక్షులు సిద్దబోయిన సురెందర్, ాజ మోర్చ అధ్యక్షులు వావిలాల జనార్ధన్, పల్ల బుచ్చయ్య, మండలాల అధ్యక్షులు తాళ్ళపల్లి లక్ష్మణ్, మార్క సతీష్, రాయంచు నాగరాజు, రావుల జానకి రామ్, బైకాని మహెందర్, వినుకొల్లు చక్రవర్తి, పైడాకుల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ తాత్కాలిక, బాహ్య వనరుల ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**

**తెలంగాణా గిరిజన ఉద్యోగుల సంఘం డిమాండ్**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, నివాస విద్యాలయాల పరిధిలో పనిచేస్తున్న తాత్కాలిక ఉపాధ్యాయులు, బాహ్య వనరుల సిబ్బంది, దినసరి వేతన ఉద్యోగులు ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నిరంతరం వైద్య సేవలందిస్తున్న నర్సుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గిరిజన ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు కోరారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూకర రాంబాబు, కార్యనిర్వాహక అధ్యక్షుడు యంపీ నాయక్, నాయకులు మాలోత్ ప్రతాప్ సింగ్ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఏళ్ల తరబడి ఏజెన్సీ ప్రాంతాల్లో నిరంతరం సేవలందిస్తున్న సిబ్బంది పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వారి న్యాయమైన కోరికలను నెరవేర్చాలని వారు విజ్ఞప్తి చేశారు.

ప్రధాన సమస్యలు - డిమాండ్లు:

కారుణ్య నియామకాలు విధులు నిర్వహిస్తూ అనారోగ్యం లేదా ఇతర కారణాలతో మరణించిన తాత్కాలిక ఉపాధ్యాయులు, దినసరి వేతన కార్మికులు, ఇతర కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాలలో ఒకరికి నిబంధనల ప్రకారం ఉద్యోగం కల్పించి ఆర్థిక భరోసా ఇవ్వాలి. కరువు భత్యం (డీఏ) విడుదల: తాత్కాలిక ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ శిక్షణ కళాశాలల అధ్యాపకులు, నర్సులు, బహుళార్థ సాధక కార్మికులకు కరువు భత్యాన్ని దసరా పండుగ కానుకగా తక్షణమే విడుదల చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలి. ఉద్యోగ భద్రత ఒ క్రమబద్ధీకరణ: గత 20 ఏళ్లుగా సుదీర్ఘ సేవలు అందిస్తూ వయోపరిమితి దాటిపోయిన ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, వారికి తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలి. కనీస వేతన శ్రేణి ఒ సమాన పనికి సమాన వేతనం: అర్హులైన తాత్కాలిక, బాహ్య వనరుల ఉద్యోగులందరికీ కనీస వేతన శ్రేణిని వర్తింపజేస్తూ, 'సమాన పనికి సమాన వేతనం' సూత్రాన్ని అమలు చేయాలి. దినసరి వేతన కార్మికుల వేతనాల్లో ఏకరూపత: జిల్లాకో రకంగా ఉన్న దినసరి వేతన చెల్లింపు విధానాన్ని



సరిచేసి, రాష్ట్రవ్యాప్తంగా అందరికీ ఒకే విధమైన వేతన విధానాన్ని అమలు చేయాలి. ఆరోగ్య సహాయకుల (నర్సుల) సమస్యలు: ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో నిరంతరం వైద్య సేవలందిస్తున్న నర్సులకు వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలి. ఆరోగ్య కార్డుల మంజూరు:ప్రతి కాంట్రాక్ట్, బాహ్య వనరుల ఉద్యోగికి ప్రభుత్వం ఉచిత ఆరోగ్య కార్డులు మంజూరు చేసి వైద్య భద్రత కల్పించాలి. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రాందాస్, యుగేందర్, అశోక్, కోటయ్య, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ప్రమాదంలో కాలు, చేయి కోల్పోయిన తల్లి, కొడుకు ను పరామర్శించిన, పిఆర్ ముదిరాజ్ సేవా

**- దాతల సహాకారంతో బాధిత కుటుంబానికి 50 వేలు ఆర్థిక సహాయం**

**- కుటుంబాన్ని పరామర్శించిన పెసరు రాజన్న ముదిరాజ్...**

**అక్టోబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి):** గత కొద్ది రోజుల క్రితం లారీ ప్రమాదం జరగడంతో స్వప్న కాలు, కుమారుడు విక్కీ చేయి పూర్తిగా కోల్పోవడంతో ఆ కుటుంబాన్ని పిఆర్ ముదిరాజ్ సేవా సమితి సభ్యులు పరామర్శించారు. అనంతరం భాధిత కుటుంబానికి పీఆర్ ముదిరాజ్ సేవా సమితి అండగా నిలిచి దాతల సహకారంతో 50 వేల రూపాయలు పి ఆర్ ముదిరాజ్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు పెసరు రాజన్న ముదిరాజ్, రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్ ల ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా చి గ్రామానికి చెందిన పినీకాశి సతీష్ ముదిరాజ్ భార్య స్వప్న కుమారుడు విక్కిల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పెసరు రాజన్న మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో స్వప్న ఒక కాలును, విక్కీ ఒక చేతిని కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. పీఆర్ ముదిరాజ్ సేవా సమితి



సేవకులు జీర్ర కుమార్, పిట్టల మౌనిక ఇచ్చిన సమాచారంతో 56 మంది దాతలు అందించిన సహకారంతో బాధిత కుటుంబానికి 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగిందని ఆర్థికంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. పేద ముదిరాజ్ కుటుంబాలు ఆపదలో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడమే పీఆర్ ముదిరాజ్ సేవా సమితి లక్ష్యమని చదువుకోలేని విద్యార్థులకు కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాలకు, అనారోగ్యంతో బాధపడుతున్న ముదిరాజ్ కుటుంబ సభ్యులకు వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టి దాతల సహకారంతో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సహకారం అందించిన సేవకులకు, దాతలకు గ్రామ సర్పంచ్ ఓదేలు శ్రీనివాస్, ముదిరాజ్ కుల పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్, సింగారపు రామకృష్ణ ముదిరాజ్, వరంగల్ జిల్లా భాధ్యులు తాళ్ళ రవీందర్ ముదిరాజ్, ఓరుగంటి తిరుపతి ముదిరాజ్, హనుమకొండ జిల్లా బాధ్యులు అమ్మగారి శ్యామ్ ముదిరాజ్, జిర్ర కుమార్ ముదిరాజ్, సిద్దిపేట జిల్లా బాధ్యుడు బైరి యాదగిరి ముదిరాజ్ చికురాయి గ్రామ సర్పంచ్ ఓదెలు శ్రీనివాస్, కుల పెద్దలు పిడుగు రవీందర్, కిసరి నర్సయ్య, స్వామి రాజన్న, సాంబయ్య, పిట్టల మౌనిక, లక్ష్మీ, పినికాశి లింగయ్య, బయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

29